ఒకరికి స్వయానా కొడుకు, యింకో మనిషికి కొడుకులా కనిపిస్తున్నాడు ! అయినా వాళ్ళిద్దరూ ఆ కుర్రాడనే కేంద్ర బిందువు దగ్గర కలుసుకోలేరు. కారణం ?


ఉద్యోగరీత్యా వారం రోజులుగా న్యూఢిల్లీలో ఉంటున్నాను. ఒక మిత్రుడు రాష్ట్రపతి భవన్ వెనకాలఉన్నతన బంగళాలో ఓ గది నాకిచ్చాడు. ఇంకొక మూడు వారాలు వుండాలి. రోజూ పొద్దుటే బయలుదేరి ఆఫీసుకు వెళతాను. అక్కడ వాళ్ళిచ్చే 'వర్కింగ్ లంచ్' బొత్తిగా సరిపడడం లేదు నాకు.

సాయంత్రం ఐదింటికి యింటికి రావడం – ఎప్పుడు చీకటి పడుతుందా అని ఎదురు చూడం – ఎనిమిది అవగానే దగ్గర్లోవున్న ''ఎంపీస్ కాంటీన్''కి వెళ్ళి భోంచేయడం – బనారస్‌కిళ్ళీ దట్టించి సిగరెట్ తాగి కాస్సేపు రోడ్లంటే పచ్చికమీద నడిచి రూంకివచ్చి ఏదో చదువుకొని పడుకోడం– ఇదీ నా దినచర్య.

న్యూఢిల్లీ నిజంగా నన్ను ఆకట్టుకుంది. విశాలమైన రోడ్లూ, హుందాగా అక్బర్, అశోకా, కౌటిల్యాలాంటి వాటి పేర్లూ, కూడలి స్థలాల్లో రౌండ్ ఎబౌట్సూ, వాటిలో రకరకాల చెట్లూ, రోడ్లకు రెండుపక్కలా నిటారుగా నిల్చున్న వృక్షాలూ, దూరాన ల్యూటెన్స్‌తో నిర్మించబడ్డ రాచభవనాల గోపురాలూ, అక్కడక్కడా వాటర్ ఫౌంటెన్సూ–న్యూఢిల్లీ బాగుంది, చాలా బాగుంది. ప్రపంచంలో ఏ రాజధానీ నగరానికీ సౌందర్యంలో తీసిపోని విధంగా వుంది.


ఈ అందం రోజూ అనుభవిస్తూ ప్రతి నిమిషం జీవిస్తూ వున్నాను. నేను ఉన్న ప్రాంతంలో మినిష్టర్ల పెద్ద పెద్ద బంగళాలూ, వాటి వెనకే వాళ్ళ సేవకులకు బయటికనపడకుండా దాచే చిన్న చిన్న క్వార్టర్సూ ఉన్నాయి. ముందుపక్కనున్న రోడ్డును మినిష్టర్లూ, ఆఫీసరూ కారతో వాడితే, ఆ రోడ్లకు సమాంతరంగా ఉండే చిన్న రోడను సర్వెంట్సూ వగైరా సన్నకారు వారు కాళ్ళతో వాడతారు. ఈ రెండు రోడకీ వెడల్పులోనే కాక చాలా విషయాల్లో తేడా వుంది. మెయిన్ రోడ్లలో విదేశీ రక్తం వున్న పెంపుడు కుక్కలు తిరుగుతాయి. వెనక రోడలో ఊరకుక్కబాపతువితిరుగుతాయి అక్కడకార్లుతిరిగితే, ఇక్కడ తిరిగే వాహనాలు సైకిళ్ళే-అంతే కాదుసంస్కృతిలోనూ సంస్కారంలోనూ భేదం అనంతం. బంగళాల వాళ్ళు దగ్గరలో 'ఎంపీస్ కాంటీన్' లో తింటుంటే, వెనక రోడ్డీయులు పంజాబీ డాబాలో రోటీ, డాల్ తింటారు. వాళ్ళు టాక్సీల వెనక సీట్లలో కూచుంటే, వీళ్ళు డ్రైవర్ సీటో కూచుంటారు. తిని ఒకరూ, తృప్తిగా తినలేక యింకొకరూ బతుకుతారు. వాళ్ళ జీవితాలు ఒకరి కొకరివి కాంప్లిమెంటు చేస్తాయి.

ఎప్పటిలాగా ఆ రోజుకూడా ఆఫీసు నుంచి సాయంత్రంఐదుగంటలకు రూము కొచ్చాను. ఉస్సూరంటూ మంచం మీద వాలి పేపరు తిరగేశాను: ఇరాను మాజీ రాజు మరణం– కర్నాటకలో పోలీసు కాల్పులు నలుగురి మరణం- నలుగురిలో ఒకడు భయపడి పరుగెడుతూ గోతిలో పడి చచ్చాడట- నవ్వాలో ఏడవాలో నాకర్థం కాలేదు. ఢిల్లీ రిడ్ ప్రాంతంలో ఇదరు ధనికులు పక్షి దర్శనానికి (బర్డ్ వాచింగ్) పోతే, రౌడీ ఒకడు వాళ్ళనుతన్ని బైనాక్యులర్స్ లాక్కుపోయాడట. ఇది నిజంగా నవ్వు పుట్టించింది. మొతానికి పేపరును క్షుణ్ణంగా చదివాను—అప్పుడప్పుడూ వాచీ కేసి చూస్తూ ఆకలి దహించుకు పోతూంది- ఎంతకీ ఎనిమిదయి చావదే- లేచి మాసిన బటల్ని మడత పెటి ఒక లుంగీలో కట్టాను. చాకలికి వెయ్యాలి వాటిని- ఎలాగూ భోజనానికి బయటకు వెళ్ళాలి గనుక- వాటిని చక్కటి సెలోఫేన్ పేపర్లో ప్యాక్ చేసి గదికి తాళంవేసి, దగ్గరలో ఉన్న డ్రైక్లీనర్స్ షాపుకేసి నడిచాను. షాపులో ఎవ్వరూ లేరు. లోపలి రూంలోకి తొంగి చూస్తే, అక్కడ షాపు ఓనరు తల క్రిందుగా తపస్సు చేస్తున్నాడు. స్పష్టంగా చెప్పాలంటే శీర్షాసనం వేసివున్నాడు. 'త్వరగా యిక్కడినుంచి వెళ్ళిపో' అన్నట్టుంది అతని తల క్రిందులైన చూపు. పంజాబీవాళ్ళతో నా పూర్వ పరిచయం దురదృష్టకరమైన సంఘటనలకు దారి తీసినందువల్ల, ఆ పాకెట్ నులోనికి గిరవాటేసి 'గిన్లో, పంద్రా కపడీ హై–కల్ ఆఊంగా"



# సమాంతర రేఖలు

పేర్వారం రాములు



(లెక్క పెట్టుకో— వదిహేను వున్నాయి రేపు వస్తాను) అని బయటపడి 'ఎంపీస్' క్యాంటీన్ వైపు సాగుతున్నాను. ఆకలి మంటలు ప్రజ్వరిల్లుతున్నాయి.

ఇంకా పది నిమిషాలు టయిం వుంది; కొంచెం షైర్ కొందామనిపించి మెయిన్ రోడ్డంట నడిచాను. దూరాన రాష్ట్రపతి భవన్ వెన్నెల్లో దేదీప్యమానంగా వెలుగుతోంది. ఆ భవనం గేట్లోనుంచి ఇద్దరు జవాన్లూ, ఒక బట్లరూ— ఎర్రటి చారలున్న తెల్లటి బట్టలు వేసుకున్నవాడు— మాట్లాడుకుంటూ బయటకు వస్తున్నారు. నేను కొద్దిలో వాళ్ళను ఢీ కొట్టే ప్రమాదం తప్పించుకొని, షైర్‌కు స్వస్తి చెప్పి వెనక్కి తిరిగాను; తోవలో వాయర్ షాపులో కొత్త కొత్త బొమ్మలు కనిపించాయి. ఊళ్ళో వున్న నా పిల్లలు గుర్తొచ్చారు. వాళ్ళేం చేస్తున్నారో అన్న ఆలోచన. వాళ్ళను వదిలి యింకా మూడు వారాలు ఉండాలే అన్న బాధ కలిపి మనసును కొత్త చికాకుపెట్టాయి. తొందర తొందరగా అడుగులేస్తూ క్యాంటీనులో చొరబడ్డాను.

నిర్ణీతమైన టైమ్ కంటే కాస్త ముందొచ్చానేమో సర్వర్లందరూ బయట పిచ్చాపాటీలో ఉన్నారు. లోపల ఎవరూ లేరు. నా రాక గమనించి ముగ్గురు సర్వర్లు పోటీ పడుతూ వచ్చి ఒకడు ఫ్యాన్ వేస్తే, ఇంకొకడు నీళ్లిచ్చాడు. మూడోవాడు 'క్యా హోనా సాబ్' అని అడిగాడు. వాళ్ళ ఉత్సాహానికీ, నేనప్పుడప్పుడు ఇచ్చే టిప్పుకీ అవినాభావ సంబంధం వుంది.



అలకమానిన ఇద్దరు ప్రేమికులు ఓసారి సినిమా హాలులో ఎదురైన వెంటనే ప్రియురాలే ముందుగా ఇలా అంది.

లలిత : సారీ డియర్ ! మొన్న నీవు



అర్జెంటడకి ఇస్తున్న చాక్లెట్లు తీసుకోలేదెందుకో తెలుసా?

ప్రసాదు : తెలియనవసరం లేదుకాని నువ్వు మాత్రం ప్రక్కకి తప్పుకో మీ చెల్లెలు నాతో సినిమా కొచ్చింది. మనం మరోసారి కలుసుకుందాం. బై !

—జె. లలిత, విజయవాడ

★

## వైవాహికం

పెళ్ళి అంటే ఎగిరిగంతేసే వారు కూడా ఇరవై నాలుగు గంటలూ పెళ్ళాన్ని అంటిపెట్టుకుని వుండాలంటే యిష్టపడరు.

★

## ఛాయిస్

ఒక మంచి అందమైన సాయంకాలం ఇద్దరు ప్రేమికులు చల్లని నదీ తీరంలో యిలా ముచ్చటించుకుంటున్నారట.

"నన్ను బాగా ఎక్కువగా ప్రేమిస్తున్నావా నువ్వు?"

"ఎక్కువే, బాగా" అన్నాడట.

"ఆహా! ఆడం ఈవ్‌ని ప్రేమించిన దానికంటే ఎక్కువగానా?"

"ఆహా ఎక్కువగానే- కాని."

"ఏమిటి కాని?"

"అంటే అప్పుడు ఆడంగారికి మరొకర్ని ఎక్కువగా ప్రేమించేందుకు ఛాయిస్ లేదుగా."

"ఒక ప్లేటు భోజనం—నాన్ వెజిటేరియన్" ఆర్డరిచ్చాను. ఆకలి దంచేస్తూంది. "ఒక చికెన్ (ఫ్రై) కూడా"

అతను వెనుదిరుగుతుంటే అన్నాను—

"అదనంగా ఓ పెరుగు."

అవును పెరుగు అదనమే. దాని రేటు ఒక కప్పు రెండు రూపాయలు.

యుద్ధరంగానికి సిద్ధమయ్యే వీరుడిలా లేచి, వాష్‌బేసిన్ దగ్గర చేతులు కడుక్కొని, అక్కడున్న టవల్సు అతిగా వాడి వుండడంవల్ల యిష్టంకాక, నా పేంటు జేబులో చేతిరుమాలు లేనందువల్ల— అటూ యిటు చూసి, ఎవరూ గమనించడంలేదని నిర్ధారించుకొని, తడిచేతులు పేంటుకు రుద్దుకొని వచ్చి టేబిల్ ముందు కూచున్నాను. సర్వర్ వచ్చాడు మళ్ళీ—

"క్షమించాలి. నిన్నరాత్రి మీరు సరిగ్గా భోంచేయలేదు. ఇవ్వాళైనా తృప్తిగా తినండి" అన్నాడు వాడు.

నేనేమీ అనలేదు. వాడే అన్నాడు మళ్ళీ-

"ఆ రూపాగాడికి ఎప్పుడూ ఆర్డరివ్వకండి. వాడే రాత్రి మీ ఫిష్‌ఫ్రైలో వంకాయకూర కలిపింది."

"సరే! యిప్పుడైనా సరిగ్గా తెచ్చి ఏడవండి. ఆకలితో ఛస్తున్నాను."

వాడు రివ్వున లోపలికెళ్ళాడు. ఐదు.... పది నిముషాలైనా బయటికి రాలేదు ఇంకో సర్వర్ అటుపోతూ వచ్చి నా టేబిల్ దగ్గర నిలబడ్డాడు. ఇచ్చిన ఆర్డర్ సరిపోతుందో లేదో ఎందుకైనా మంచిదని కోడి గుడ్డుకూరా తెమ్మని వాడితో చెప్పాను. వాడు ముసిముసినవ్వులతో తలూపుతూ వెళ్ళాడు. మెల్లగా వర్షం మొదలయింది.

మొదటి సర్వర్ ఆర్డరిచ్చిన సరంజామాతో నా టేబిల్ నింపాడు. నేను వాడు తెచ్చిన కత్తులూ-ఫోర్కూ-నైపూ పక్కకు నెట్టాను. పదార్థాల వైపొకసారి చూశాను. రెండు వేడి చపాతీలు, ఒక ప్లేటు బాసుమతి అన్నం, బటానీ టొమాటో కూర, సాంబారూ, పెరుగూ, మటన్ కర్రీ, చికెన్ ఫ్రై. ఒక ఆకు కూరా— పంజాబీ భోజన ప్రియత్వానికి జోహారు లర్పించి తినే కార్యక్రమాని కుపక్రమించాను. ఇంతలో రెండోవాడు ఎగ్ కర్రీ తెచ్చి ముందుంచాడు. ఈ లోపుగా జనం మెల్ల మెల్లగా పక్క కుర్చీ లాక్రమించారు.

నాదగ్గర కూచోడానికి చాలామంది జంకారు- నా పక్కనొకటి. ముందు రెండూ- ఖాళీ సీట్లే- టేబిల్ ముప్పాతిక వంతు నా సరుకే ఆక్రమించింది.

ఇన్నీ ఉన్నా నాకు ఏదో లోటు అనిపించింది ఆలోచించగా ఆ లోటేదో చప్పున స్ఫురించింది. వెంటనే సర్వర్‌ని కేకేశాను. వాడు "సర్" అంటూ వచ్చి నిలుచున్నాడు.

"బుద్ధిలేదూ! పచ్చిమిరపకాయ, కోసిన ఉల్లిగడ్డ, టొమాటో, నిమ్మకాయ ముక్కలు ఏవి?" నా మాటలు కటువుగా వినిపించాయి.

ఆ మాటలకు వాడికి చిర్రెత్తి వుంటుంది. నేనిచ్చే టిప్పు వాడి కోపాన్ని అణగద్రొక్కాయి. "సర్ ఇప్పుడే తెసాను మన్నించండి" అంటూ లోపలికి పరుగెత్తి రెండు నిమిషాల్లో ఆ పదార్థాలతో వినయంగా ప్రత్యక్షమయ్యాడు.

బయట వర్షం ఉధృతం ఎక్కువయింది. నా భోజనం మంచి రసపట్టులో వుంది. అర్ధనిమీలితాలైన నా నేత్రాల్లోంచి నాముందు ఏదో కలకలం కనిపించింది. తల ఎత్తి చూస్తే ఎదురుగా, ఓ టేబిల్ ముందు మాసిన గడంతో బిక్కచచ్చిన ఒక వ్యక్తి కూచుని వున్నాడు. అతని పక్కన కొడుకు కావచ్చు, అయిదారేండ్ల పసివాడున్నాడు. వచ్చి చాలాసేపైనట్లుంది. వాళ్ళవేపు ఏ సర్వర్ దృష్టి ప్రసరించినట్టులేదు. తమవైపుగా పోతున్న ప్రతి సర్వరునూ "ఇదుగో ఓ అన్నా" అంటూ పిలుస్తున్నాడు. ఎవరూ అతన్ని పట్టించుకోడంలేదు.

అతడు చాలా అసౌకర్యంగా పిలువుతున్నాడు. ఇంతపెద్ద క్యాంటీనుకు ఎందుకొచ్చానా అన్న బాధ ముఖంలో స్పష్టంగా కనిపిస్తోంది. పిల్లవాడు తనముందున్న అందమైన గ్లాసుతో ఆడుకొనే ప్రయత్నం చేస్తున్నాడు- అదెక్కడ పగిలిపోతుందో అనే భయంతో వాడి చేతుల్లోంచి ఆ గ్లాసు లాక్కున్నాడు వాళ్ళ నాన్న.

"నాన్నా దప్పికేస్తుంది. మరి నీళ్ళుతాగనివ్వవేం?" దాదాపు ఏడుపు ముఖంతోనే అడిగాడు పిల్లాడు.

ఆ తండ్రి స్వయంగా జాగర్తగా గ్లాసు పట్టుకొని, పిల్లవాడికి నీళ్ళు తాగించాడు. తనే తాగాలని కోరుకునే ఆ పిల్లాడికి నిరుత్సాహం అతని కళ్ళల్లో ప్రస్ఫుటంగా దోబూచులాడింది. ఇదంతా నేనొక కంటితో కనిపెడుతూ నాకార్యక్రమాన్ని కొనసాగిస్తున్నాను. నేను వాళ్ళవేపు చూడనట్టే నటిస్తున్నాను.

ఆ అబ్బాయి నాముందున్న చికెన్ ప్లేటు వైపు వేలెత్తి వాళ్ళ నాన్నకి చూపించాడు. "అది కావాలి!" అని కాబోలు-వాళ్ళ నాన్న చెవిలో చెప్పాడు. ఆ పేదతండ్రి 'సరే! సరే!' అన్నాడు. నాకు జాలి వేసింది.

ఇది చాల కాస్ట్లీ హోటల్. ఇక్కడ చికెన్ ఫ్రై ఎనిమిది రూపాయలు. ప్రతిదీ

ఎక్స్ట్రా. అతడేమి ఆర్డరిస్తాడోనని. ఒక చెవి వాళ్ళవేపే వేసివుంచాను.

సర్వర్ వాళ్ళదగ్గరకు వచ్చాడు. ఏం కావాలని విసుగ్గా అడిగాడు. "ఏముంది?" మళ్ళీ ఆయన ప్రశ్న.

"అన్నీ ఉన్నాయి- మొదట నీ జేబులో డబ్బుందా! చూచుకో! చెప్పు చెప్పు-ఏం కావాలి?" ఆర్డరు తీసుకునే సర్వరే ఆర్డరు వేసినట్టు అడిగాడు-

"పప్పు-రెండు చపాతీలు తీసుకరా!"

'ఈమాత్రం దానికేనా యింత తొందర!' అన్నట్టు నవ్వాడు సర్వర్.

"ఓ అరప్లేటు మటన్ కర్రీ తీసుకురా" అన్నాడతను.

"ఇక్కడ అరప్లేటూ, పావు ప్లేట్లూ వుండవు' -జవాబు కోసమైనా ఎదురు చూడకుండా వెళ్ళిపోయాడు సర్వర్-

నేను తలెత్తి చూచాను. అతడు ఎలా రియాక్ట్ అవుతాడో అని. అవమానభారంతో అతడు కిటికీలోంచి రోడ్డు మీదకి చూస్తున్నాడు. రోడ్డు మీద వెళ్ళే విదేశీ కార్లవైపు చూస్తున్నాడు. అతడు వాటిని చూస్తున్నాడో లేదో కాని ఆ సమయంలో అవి అటుగా వెళుతున్నాయి.

నేను ఆ అబ్బాయివైపు చూస్తున్నాను. ఆ అబ్బాయి నా ప్లేటు వైపు చూస్తున్నాడు. ఆశగా చూస్తున్నాడు. అతణ్ణి చూస్తూ నేను చిరునవ్వు చిందించాను. జవాబుగా ఆ అర్భకుడు ఆ చెవినించి ఈ చెవిదాకా నవ్వాడు. అయినా నవ్వే అతని కళ్ళలో ఏదో వెలితి. అనిర్వచనీయమైన బాధ నా గుండెల్లో ఒక బాకు గుచ్చుకున్నట్లయింది.

ఆ అబ్బాయిది అచ్చు నా పెద్దకొడుకు సంతాజీపోలికే. అదేనవ్వు. అవేకళ్ళు నవ్వినపుడు స్పష్టంగా ఆ పోలిక తెలుస్తుంది. నా కళ్ళల్లో గిర్రున నీళ్ళు తిరిగాయి. నా చేతిలో చికెన్ లెగ్ అలాగే ఉండిపోయింది. నేను చుటూ చూశాను. సర్వర్ల జాడలేదు. కస్టమర్స్ ఎవరి తొందరల్లో వాళ్ళు. నా మనసులో అశాంతి మొదలైంది. ఆవేదనతో హృదయం నిండి




అన్ని ముఖ్య కేంద్రములలో డీలర్లు కలరు.

SAVITA

# మొగల్రాజపురం కొండ

గాలిలో ఊగే పేలికల్లా ఆ ఆకారాలు
రోజువారీ జరుగుబాటులో ఎగబోస్తూ
చెటు చేమ చెత్తతో లావెక్కిన కొండపై
కాలం జల్లెడలో ఆడుతూనే వున్నాయి ప్రాణం బిగబట్టి।

నయా సంపన్నుల సిమెంటు మేడల అడవి
గుడ్డ పేలికల జీవితాల తడిని
రోజుకింత పీల్చుతూనే వుంది నిమ్మళంగా!!
పురావస్తుశాఖ బోర్డు పక్క మట్టి రాలుస్తూ
బోసిగా వెక్కిరిస్తున్నాయి బౌద్ధారామాలు.
పురపాలనా ఆలనా లేని ఉపనగరంలో
పూరి ఇళ్ళు – తాటి గుడిసెలు
మర్రి చెట్లలాంటి మేడల కింద
వాడి – ఊడి
వి. ఐ. పి. పౌరులైన కొత్త జమీందారులకే
సజీవమైన ఎరువుగా
ఎరుపెక్కుతున్నాయి మురికి నేలలో।
మొగల్ రాజులు కలిసిరి ఏనాడో
తెల్లవాడు దుమ్ము లేపిన మట్టిలో!
ఇప్పుడు సిమెంటు అంతస్థుల కొండల్లో
నాజుగ్గా నునుపెక్కి
రంగెక్కుతున్నారు కొత్త నల్ల జమీందార్లు.
బట్ట పేలికలను శాసిస్తున్న
మొగల్రాజపురం వ్యాపార పుత్రులు
ఉబ్బి పరున్నారు స్పాంజి రబ్బరులా!
అధికారపు ఫోర్కులతో కుచ్చుతున్నారు
బడుగు జీవుల శ్రమ ఫలాలను
సరదాగా కొండలపైకి ఎగరేస్తున్నారు—
మరికొన్ని బట్టల్ని
పేలికల ఆకారాల్లోకి!!

—నిఖిల్

(విజయవాడ పట్నం పక్కనే వున్న మొగల్రాజపురం కొండ, పరిసర జీవితం చూసిన తర్వాత)

---

పోయింది. నా ఆకలి అర్ధాంతరంగా హరించుకుపోయింది. అన్నం కెలక సాగాను. నా చేతుల్తో ఆ అబ్బాయికి తిని పించాలనిపించింది. కాని అతను....వాళ్ళ నాన్న.... ఏమనుకుంటాడో!

అప్పుడప్పుడూ నేనా అబ్బాయి కేసిచూసి నవ్వడం, ఆ అబ్బాయి నన్ను చూచి కళ్ళతో నవ్వడం, నా మనసులో మా సంతాజీ నవ్వడం- ఇలా ఎంత సేపు జరిగిందో తెలియదు. ఇంతలో సర్వర్ వచ్చి వాళ్ళ భోజనం వాళ్ళ ముందుంచాడు. దాన్లో రెండు చపాతీలు కాస్త పప్పు తప్ప- ఏమీ లేవు. ఆ పిలాడు మారాం చేస్తున్నాడు చికెనూ, పెరుగూ కావాలని. పక్కనే సర్వర్ అపహాస్యపు నవ్వును ఆపుకుంటున్నాడు. అతను కొడుకును చీవాటేసి నట్లున్నాడు చిన్నగా- అబ్బాయి బిక్క మొహం వేశాడు. నా మనసు బాధతో మూలిగింది. నా మనసులో సంతాజీ మొహం మాడ్చాడు. ఇద్దరూ కలసి ఒకే ప్లేట్లో భోంచేస్తున్నారు. ఆ అబ్బాయి అప్పుడప్పుడూ నా ప్లేటు వేపు చూస్తున్నాడు.

"అయ్యో! సంతాజీ! ఒక్కసారి నవ్వరా నాన్నా!" ఆ అబ్బాయి పేరు నాకు తెలీదుగా! నా మనసులో ఉప్పెనలు- ఎవరేమనుకుంటే ఏం? కనీసం పెరుగైనా యిస్తాను. అది ఎంగిలి చేయలేదు కదా! ధైర్యంచేసి ఎడమ చేతిని పెరుగు గిన్నెపై పెట్టాను. అతనేమైనా అనుకుంటాడేమో! సంతాజీకి పెరుగు యిష్టం. చికెన్ యిష్టం. ఈ అబ్బాయికీ అవే యిష్టం।

అసలు—మా వాడికి మానాన్న పేరు పెట్టాము—వాడు మా నాన్న చనిపోయిన సంవత్సరంలోగా పుట్టాడు—మా నాన్నకూ పెరుగు యిష్టమే! మనసులో యింకో ఆలోచన మెరిసింది. గుండెలోని బాకు యింకా లోపలికి గుచ్చుకొంది. ఈ అబ్బాయే మా నాన్నేమో! ఆత్మలు కొత్త శరీరాలు దాల్చుతాయంటారు- ఇప్పుడిలా ఆకలితో, కోరికతో అలమటిస్తున్నాడు మా నాన్న- నా ముందు ఎన్ని ఆహార పదార్థాలున్నా. మా నాన్నకి పెట్టలేకపోతున్నాను!

చటుక్కున ఒక ఆలోచన తట్టింది.

"సర్వర్" గట్టిగా పిలిచాడు.

"ఎస్సార్" ఎక్కడి నుంచో పరుగెత్తుకొచ్చాడు.

"ఇంకొక చికెన్ ఫ్రై-ఇంకొక పెరుగు తీసుకరా-క్విక్"

ఆర్డరిచ్చాను. విస్తుపోతూ వాడు యింకా పూర్తి కాని నా ప్లేట్ వంక చూశాడు.

"చూస్తావేం....పద....పద" గట్టిగా అరిచాను.

నా కంఠంలోని కాఠిన్యానికి నేనే ఆశ్చర్యపడ్డాను.

నలుగురైదుగురు తినడం ఆపుచేసి నా వైపే చూశారు. అతనూ, ఆ అబ్బాయి నా కంఠం విని బిక్కబిక్కమంటూ తింటున్నారు. ఆ అబ్బాయి నా వేపు చూడ్డం మానేశాడు. నా గుండె బాధతో మూల్గింది. నా మునివేళ్ళతో టేబిల్ మీద లయబద్ధంగా సౌండ్ చేశాను-

పెరుగు చికెనూ తినబోయే ఆ అబ్బాయి ఆనందాన్ని ఊహించుకొంటూ—

సర్వర్ పెరుగు కప్పూ, చికెన్ ప్లేటూ తెచ్చి నా పక్కన పెట్టాడు. పక్కనే నిలుచున్నాడు.

నేను గొంతు సవరించుకున్నాను.

"ఏమండీ"- అతను నావంక చూశాడు.

"మీరేమీ అనుకోకపోతే మీ అబ్బాయికి ఈ చికెనూ, పెరుగూతినిపించండి."

అతను నావేపు ప్రశ్నార్థకంగా చూశాడు.

"మీ అబ్బాయిఅచ్చు మా అబ్బాయిలా వున్నాడు- ప్లీజ్ ఇవి తినిపించండి- నా తృప్తికోసం...."

అతని కళ్ళలో నాకు అనుకూలమైన మార్పు ప్రస్ఫుటంగా గోచరించింది. ప్లేటును అందుకొనే ప్రయత్నంలో చేయెత్తాడు. అబ్బాయిముఖం ఆనందంతో విప్పారింది. కాని ఆ చేయి అక్కడే ఆగిపోయింది సడన్‌గా- నా పక్కన సర్వరూ చుట్టుపక్కలకూర్చున్న కుబేరులూ ఒక్కసారి గొల్లున నవ్వారు. ఆ నవ్వు నాకు అర్థంకాలేదు....కాదు. అది కృత్రిమమైన నవ్వు. అంచెలంచెలుగా లోయలో నుండి వినిపిస్తున్నట్టు రాక్షస నవ్వు.

"మీకు డబ్బుండవచ్చు. హోదా ఉండవచ్చు. అవి మాకు లేకపోవచ్చు. కాని మేము మీ మోచేతికింది నీళ్ళు తాగే వాళ్ళం కాదుసాబ్! ఆకలితో చస్తాం గాని పరువుగా చస్తాం. అలా మర్యాద రహితంగా ప్రవర్తించకండి—" అతడు నాకు చేసిన హెచ్చరిక యిది.

చుట్టూ భయంకరమైన నవ్వులు.

ఆ అబ్బాయి ముఖంలో సంగతేమీ అర్థం కాని ఆశ్చర్యం, కలవరం.

చట్టున కుర్చీ లాగి లేచాను.

చేయి కడుక్కొని బిలు చెల్లించి బయట పడ్డాను.

క్యాంటీన్ లోనుంచి యింకా నవ్వులు వినిపిస్తున్నాయి.

వర్షం ఆగిపోయింది—

రోడ్డుమీద నీరు మడుగులు కట్టింది.

చెవులు బద్దలయ్యేలా హారన్ మోగిస్తూ ఒక బెంజ్ కారు నన్ను దూసుకుంటూ వెళ్ళింది- చాటెడు బురదనీళ్ళు నాపై చిమ్మి మరీ పోయింది.

ఇందాక నేను చూసిన జవాన్లు, ఎర్ర చారల తెల్ల కోటాయన బస్‌స్టాప్‌లో చలికి ఒణుకుతూ కనిపించారు. వాళ్ళ కింకా బస్సు దొరికినట్లు లేదు.

దూరాన ఒక్క మెరుపు మెరిసింది.

ఆ మెరుపులో నాకు పార్లమెంటు భవనమూ, చర్చి గోపురమూ, క్యాంటీనూ, జవాన్లూ స్పష్టంగా కనిపించారు.